01ATP21F_01ATP21F.qxd 21-02-2025 PM 10:46 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

రూ. 68 కోట్ల అంచనాలతో మున్సిపల్ బడ్జెట్

- చైర్మన్‌గా రమేష్ సారథ్యంలో తొలి కౌన్సిల్
- ఆదాయాన్ని పెంచి అన్ని వార్డులు అభివృద్ధి చేస్తాం

మాట్లాడుతున్న చైర్మన్ రమేష్ , అంశాలపై చర్చిస్తున్న టిడిపి కౌన్సిలర్ రాఘవేంద్ర

హిందూపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

హిందూపురం పట్టణ అభివృద్ధికి ఆదాయ వనరులను పెంచడం.. అన్ని వార్డులను అభివృద్ధి పరచడం తన ధ్యేయమని.. ఇందుకు ప్రతిపక్ష కౌన్సిలర్లు కూడా సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఇటీవల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రమేష్ సారథ్యంలో తొలి కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో పలు సందర్భాల్లో కౌన్సిలర్లు ఆవేశ కావేశాలకు లోనైనప్పటికీ రమేష్ తనదైన శైలిలో అందరూ కౌన్సిలర్లతో సామరస్యంగా, శాంతియుతంగా కౌన్సిల్ ను నిర్వహించేందుకు కృషి చేయడం కనిపించింది. 2025 26 నూతన ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 68,09,03,500 రూపొందించిన నూతన బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 21 పేజీల బడ్జెట్ అంశాలపై కౌన్సిల్ సభ్యుల అభిప్రాయాలు తీసుకున్న అనంతరం ఆమోదించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఫ్లోర్ లీడర్ గా ఆసిఫ్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా వెంకట నాగేంద్రబాబు వ్యవహరించారు. వారు మాట్లాడుతూ సబ్ రిజిస్ట్ర్ కార్యాలయంనుంచి రూ.4కోట్లు పన్ను బకాయి ఉందని, సెల్‌టవర్లు మంచి మున్సిపాలిటీకి పన్ను వస్తుందా అంటూ ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ సంఘం శ్రీనివాసులు స్పందిస్తూ పట్టణంలో ఉన్న సెల్ టవర్ల నిర్వాహకులందరికీ నోటీసులు జారీచేస్తామని మూడురోజుల్లోపు చర్య తీసుకుంటామని హామీఇచ్చారు. అక్రమకొళాయిల క్రమబద్ధీకరణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా రూ. 1 కోటి20లక్షలరూపాయలు మున్సిపాలిటీకి ఆదాయం వచ్చిందని కమిషనర్ వివరించారు. పలు అంశాలను ప్రస్తావిస్తూ వైసిపి కౌన్సిలర్లు పదేపదే విమర్శలు చేస్తున్నారని టిడిపి కౌన్సిలర్ రాఘవేంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా పట్టణంలో రోడ్ల విస్తరణ, మరమ్మతుల కోసం రూపొందించిన అంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది. కొంతకాలంగా వీధి కుక్కల బెడదతో ప్రజల్లో ఇబ్బందులు పడుతుండగా వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పట్టణంలో రెండు వేల వరకు వీధి కుక్కలు ఉన్నాయని వీటిని పట్టి వ్యాక్సినేషన్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించేందుకు ఒక్కొక్క కుక్కకు రూ. 1600 ఖర్చు అవుతుందని, వీటిని వ్యాక్సిన్ కు తరలించి మరల వెనక్కి తీసుకొచ్చి వీధుల్లో వదిలేందుకు ట్రాన్స్పోర్ట్ ఖర్చు తో మొత్తం కలిపి రూ. 38 లక్షలు అవుతుందని లెక్కలు కట్టారు. ఈ అంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది. ఇదిలా ఉండగా దాదాపు నాలుగేళ్ల పాటు 30 మంది వైసీపీ కౌన్సిలర్లు ఒకవైపు అధికార పక్షంగా కూర్చుని ఉండగా ఇటీవల 14 మంది టిడిపిలోకి ఫిరాయించడంతో కొత్తగా వారికి కౌన్సిల్ హాలులో కేటాయించిన స్థానాలు ఆసక్తి కలిగించాయి. నిన్నటిదాకా ఒకే పార్టీలో ఉన్న వారు వైరి పార్టీలుగా ఎదురెదురుగా కూర్చుని పలు అంశాలపై వాగ్వాదాలు చేసుకోవడం కనిపించింది. నాలుగేళ్ల పాటు ముందు వరుసలో కూర్చున్న టిడిపి కౌన్సిలర్లకు హాలులో చివరన సీట్లు కేటాయించడంతో వారికే ఇబ్బందిగా మారింది.

అగమ్యగోచరంగా అహుడా

- కొత్త ప్రభుత్వం వచ్చాక పర్యవేక్షణ ఎక్క?
- విచ్చలవిడిగా అక్రమ లేఔట్లు
- పంచాయతీల అనుమతితోనే లేఔట్లు..
- చైర్మన్ వచ్చి నాలుగు నెలలైనా కనిపించని మార్పు

అహుడా చైర్మన్ ఫోటో

అహుడా కార్యాలయం ఫోటో

అనంతపురం, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త బ్యూరో)

పట్టణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మొదట్లో కాస్త హడావిడిగా కనిపించినా.. ఆ తర్వాత అహుడా నిర్లక్ష్యానికి, అవినీతికి కేంద్రంగా మారిందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.. పట్టణ ప్రాంతాల్లో అడ్డు అదుపు లేకుండా వేలుస్తున్న అక్రమ లేఔట్లకు కట్టడి చేస్తూ ఆయా ప్రాంత ప్రజలకు తగిన అనుమతులతో స్థలాలు కొనుగోలు చేసే విధంగా చేయాల్సిన అహుడా ప్రస్తుతం నిద్రావస్థలో ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసలు ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చింది... కూటమి ప్రభుత్వంలో కొత్త చైర్మన్ వచ్చినా ఎందుకు మార్పు కనిపించడం లేదు అని ప్రశ్నలు ఉత్పన్నవుతున్నాయి. అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని 2016లో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొదట్లో అనంతపురం నగరపాలక సంస్థ, ధర్మవరం, హిందూపురం, కదిరి మున్సిపాలిటీలు, పెనుకొండ నగర పంచాయతీ, 38 మండలాలతో 601 గ్రామాలుగా ఉండేవి. 2022 లో కొత్తగా గుంతకల్లు, తాడిపత్రి, రాయదుర్గం, కళ్యాణదుర్గం, మడకశిర నియోజకవర్గాలను చేర్చారు. ప్రస్తుతం ఐదు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీ, 398 గ్రామాలు అహుడాలోకి చేరాయి. మొత్తం 60 మండలాల లోని 999 గ్రామాలతో 17,837 కి.మీ. పరిధికి అహుడా విస్తరించింది. రాష్ట్రంలో విశాఖ అర్బన డెవల్‌పమెంట్ అథారిటీ తరువాత అధిక విస్తీర్ణం అహుడాదే.అహుడా మొదట్లో బాగానే పనిచేసినా.. ఆతర్వాత అసలు ఈ వ్యవస్థ ఉందనేది కూడా ఎవరికీ కనిపించడం లేదు అని విమర్శలు అర్థమవుతున్నాయి. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మినహా దాదాపు ఉమ్మడిజిల్లా అంతా అహుడాపరిధిలోకి వస్తుంది. ఎక్కడ వెంచర్లు వేయాలన్నా.. విల్లాలు నిర్మించాలన్నా అహుడా అనుమతి తప్పనసరిగా తీసుకోవాలి. కానీ ఈ నిబంధనను ఎవరూ పాటించడం లేదు అనిబలంగా ఆరోపణలు ఉన్నాయి. పంచాయతీలకు దరఖాస్తు చేసుకుని..వారికి రుసుములు చెల్లించి.. ఎక్కువ ఉంది రియల్ ఎస్టేట్ వారు వెంచర్లు వేస్తున్నారు. ఈ విధంగా వెంచర్ వేస్తే.. అందులో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్యులకు రాబోయే రోజుల్లో అన్యాయం జరుగుతుందని అనుమానాలు ఉన్నాయి. అహుడ అనుమతి లేకుండా వేసిన వెంచర్ల లో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌళిక వసతులు ఎక్కడా కనిపిచడం లేదు. అహుడా అనుమతి ఉంటేనే వెంచర్లు వేయాలని.. అలా చేయకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చట్టం చేసింది. కానీ ప్రస్తుతం అహుడావైపు కూడా చూడకుండా ఆయా ప్రాంతాల్లో చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు రియల్ ఎస్టేట్ వారు ఇష్టానుసారంగా వెంచర్లువేసి.. ప్లాట్లు విక్రయిస్తున్నారు. అసలెందుకు అహుడా అనుమతితీసుకోవడం లేదంటే..అవినీతి, ఆలస్యం, నిర్లక్ష్యం, కఠిన నిబంధనలే కారణం అని అభిప్రాయం బలంగా ఉంది. అసలు అహుడా అనుమతి ఉండాలంటే ఏం చేయాలి.. ముందుగా ల్యాండ్ కన్వర్షన్ ఉండాలి. డాక్యుమెంట్లు పక్కా ఉండాలి. నిబంధనల ప్రకారం రోడ్లు, డ్రైనేజీలకు, ఓపెన్ ప్లేస్ కు స్థలం కేటాయించాలి. ఆహుడాకు మార్ట్ గేజ్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి నిబంధనల వలన వెంచర్లు వేసే స్థలంలో 40 నుంచి 50శాతం స్థలం వృథా అయ్యే అవకాశం ఉంది కొందరు రియల్ ఎస్టేట్ వారు వాదిస్తున్నారు. అందుకే చాలా మంది అహుడాకు రావడం లేదు. దీనిని గమనించిన ప్రభుత్వం నిబంధనలను సడలించింది. కానీ ఆ తర్వాత కూడా అహుడా వైపు రావడం లేదు. ఇందుకు ప్రధాన కారణం.. అన్ని ఫీజులు చెల్లించి.. నిబంధనలు పాటించి దరఖాస్తు చేసుకున్నా.. నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది అని ఆరోపణలు ఉన్నాయి .. ఇందుకు తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల ఆలస్యం అవుతుందని అహుడ ఆఫీసు వారు అంటున్నట్లు చెబుతున్నారు. కానీ కాసులు ఇస్తే పనులు ఇట్టే అవుతాయనే వాదన కూడా లేకపోలేదు..కొత్త చైర్మన్ మార్క్ ఎక్క?మొన్నటి వరకు అహుడ చైర్మన్ గా ఉన్న మహాలక్ష్మీ శ్రీనివాస్ కూటమి ప్రభుత్వం వచ్చాక రాజీనామా చేశారు. ఆ స్థానంలో జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ వచ్చారు. అయితే వచ్చి నాలుగులైనా ఆయన మార్క్ కనిపించడం లేదు. ఇప్పటి వరకు రెండు మూడు సార్లు మాత్రమే దీనిపై సమావేశాలు పెట్టుకున్నట్టు తెలిసింది. అహుడా చైర్మన్ హోదాలో జిల్లాకు వచ్చినప్పుడు కనిపించిన హడావుడి ఆ తర్వాత ఉండటం లేదు. విచ్చలవిడిగా అక్రమ లే ఔట్లు వేస్తున్నా.. పట్టించుకోవడంలేదుఅని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇందుకు స్టాఫ్ కొరత ఉందని చెబుతున్నట్టు సమాచారం. దీనిపై ఆయన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కూడా కలిసి విన్నవించిన్నట్టు తెలుస్తోంది. అహుడా చైర్మన్ టీ సీ వరుణ్ ఇంకా అహుడాపై పట్టు సాధించలేదన్న అభిప్రాయం కూడా జనంలో వ్యక్తమవుతోంది. ఆయన వచ్చినప్పటి నుంచి అహుడాలో మార్పులు లేదా చర్యలు గట్టిగా తీసుకోలేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇప్పటి వరకు అహుడాకు వైస్‌చైర్మన్ కూడాలేరు. ప్రస్తుతం జాయింట్ కలెక్టరే వైస్ చైర్మన్ గా ఉన్నారు. ఇప్పటికైనా అప్పుడా చైర్మన్, ఇతర అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. అనధికార లేఔట్ల ద్వారా ప్లాట్ల కొనుగోలు దారులను మాయ చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

అక్రమ మార్గంలో రియల్ ఎస్టేట్ చేస్తే ఉక్కుపాదం మోపుతాం

- నిస్సహాయులు, పేద, మధ్య తరగతి కుటుంబాల పొలాలు కాజేసేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదు
- రియల్ ఎస్టేట్ వ్యాపారులను హెచ్చరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

నియోకవర్గంలో అక్రమ మార్గాల ద్వారా రాజకీయ పార్టీలను అడ్డుగా పెట్టుకని భూ కబ్జాలు, భూ దందాలు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం స్థానిక రోడ్లు,భవనాల అతిథి గృహంలో మీడియా సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం కదిరి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పేట్రేగి పోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా వీరు సక్రమ మార్గంలో వ్యాపారం చేయడం లేదన్నారు. నిరుపేదలు, నిరాశ్రయులు, మధ్య తరగతి కుటుంబాల అవసరాలను ఆసరాగా చేసుకుని తమ దందాలను కొనసాగించి, వారిని వీధులపాలు చేస్తున్నారని కందికుంట ఆవేదన వ్యక్తం చేశారు. గతప్రభుత్వ హయాంలో ఉన్న నాయకులు బినామి పేరిట దొంగ పట్టాలను సృష్టించి వాటిని అమ్ముకునే ప్రయత్నంలో భాగంగా పలు అడ్డదారులు తొక్కి పేదల కడుపు కొడుతున్నారన్నారు. అంతేకాక పట్టణ శివారులో చాలా చోట్ల అక్రమ లేఔట్లు వెలిశాయని, వాటిపైన అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకుని ప్రభుత్వ నియమ నిబంధనలు కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంఏర్పడి 9నెలల కాలంలో నియోజకవర్గంలో ఎక్కడైనా నిబంధనలను ఉల్లంగించిన వ్యాపారులపై ఉక్కుపాదం మోపామన్నారు. కొంత మంది ఎంతసేపు అక్రమ మార్గాల ద్వారానే తమ పబ్బం గడుపుతోందని, పేద, మధ్య తరగతి కుటుంబాల నోళ్లు కొట్టి కోట్లాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. రాజకీయ నాయకులు ఏ పార్టీలో ఉన్నా హుందాగా వ్యవహరించాలన్నారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ రాజకీయ నాయకులు అన్న తర్వాత ప్రజలకు సుపరిపాలన అందించి వారి మన్ననలు పొందితే చిరకాలం వారి గుండెల్లో గుర్తింపు ఉంటుందన్నారు. అంతే తప్పా ఇష్టాను సారంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి వారిని బెదిరించి దౌర్జన్యాలకు పాల్పడితే అట్టివారిని గుర్తించి ఉక్కుపాదం మోపుతామన్నారు. నాయకులు, ప్రజా సమస్యలపై గళం విప్పితే వారికి సహకరిస్తామన్నారు. అలాగే వారు సక్రమైన మార్గంలో ప్రశ్నిస్తే సమాధానం కూడా తమ వద్ద ఉందని, అది ప్రతి ఒక్కరూ గుర్తెరిగి మసలుకోవాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ప్రతి రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యాపారం చేస్తే అందరికీ ఆమోద యోగంగా ఉంటుందని అలా కాకుండా కబ్జాలు, భూదందాలు చేస్తే అటువంటి వారిని గుర్తించి తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హెచ్చరించారు.

సోషల్ మీడియా గ్రూపుల్లో జిల్లా అధికారులందరూ భాగస్వాములు కావాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ -మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నాం -జిల్లా ఎస్‌పి జగదీష్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సోషల్ మీడియా గ్రూపుల్లో జిల్లా అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌సిఒఆర్‌డి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్‌పి జగదీష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను, జిల్లా ఎస్‌పి నిర్వహిస్తున్న సోషల్ మీడియా గ్రూపులో జిల్లా అధికారులు భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు తదితర అంశాలపై అందిస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆయా శాఖలకు చెందిన లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ తదితర అనుబంధ శాఖలకు చెందిన రైతులు, విద్య, వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు సంక్షేమ శాఖలకు సంబంధించిన లబ్దిదారులను సోషల్ మీడియా గ్రూప్‌లో ఫాలోవర్స్‌గా చేర్పించాలన్నారు. ఒక వారం తరువాత అందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిలకు పంపాలన్నారు. నాశముక్త్ భారత్ అభియాన్ కింద అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి డి-అడిక్షన్ వార్డుకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వార్డుకు సంబంధించి ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, జిజిహెచ్ సూపరింటెండెంట్‌కు సూచించారు. వివిధ శాఖలకు చెందిన హాస్టళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అక్కడ వున్న కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రెండు వారాల్లో కలెక్టరేట్‌కు, ఎస్‌పికి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఎన్‌హెచ్‌ఎం కార్యక్రమం కింద ఏ తేదీన ఎక్కడ శిక్షణ ఇచ్చారో కూడా తెలపాలని డిఎంహెచ్‌ఒకు సూచించారు. జిల్లాలో యువతకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్న జిల్లా ఎస్‌పి, పోలీసు యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నాం :

మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఎస్‌పి జగదీష్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జనవరి 17 నుండి ఇప్పటి వరకు మూడు కేసులు నమోదు చేశామని, మొత్తం 11 మంది నిందితులను అరెస్ట్ చేసి జ్యూడీషియల్ కస్టడీకి పంపామని వారి నుండి 5,100 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయిని వారు మహారాష్ట్రలోని సోలాపూర్ రైల్వేస్టేషన్, ఒరిస్సాలోని భువనేశ్వర్ రైల్వేస్టేషన్ వద్ద గంజాయి విక్రేతల నుండి కొనుగోలు చేసి అంనతపురం, గుంతకల్లు ప్రాంతాల్లో ప్యాకెట్లుగా మార్చి విక్రయించడం జరుగుతోందన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని సైబర్ సురక్షపై కూడా గత వారం రోజులుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్‌పి పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఏ.మలోల, అనంతపురం ఆర్డీఒ కేశవనాయుడు, డిటిసి వీర్రాజు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు. ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సాంఘిక సంక్షేమశాఖ జెడి ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఒ రామాంజనేయలు, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, జిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ, పాలిటెక్నిక్, జెఎన్‌టియు, ఎస్‌కెయు అధికారులు, ఆర్టీసి ఆర్ఎం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోల్పోయినా ప్రజా ఆదరణ తగ్గలేదు

- చిన్నారిని ట్రోల్ చేయడానికి సిగ్గనిపించలేదా.
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి రైతులకు మద్దతుగా ఉద్యమిస్తాం.

అనంతపురం సిటీ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రైతుల సమస్యల పరిష్కారం కోసం వారికి మద్దతుగా వైసీపీ ఉద్యమిస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతోమాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీఅధికారంకోల్పోయినా ప్రజా మద్దతు,ప్రజా ఆదరణ ఎక్కడా తగ్గలేదని,వైఎస్ జగన్ పైనా వైసీపీ పైనా పెద్ద ఎత్తున ప్రజలలో నమ్మకం ఉందని పెద్దఎత్తున ప్రజలు వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమాలకు హాజరు అవుతుండటమే ఇందుకు నిదర్శనమన్నారు.రాష్ట్రంలో రైతులపరిస్థితి దయనీయంగా తయారయ్యిందని పంటల పెట్టుబడులు పెరగడం,పండిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టుబడులు కూడా రానిపరిస్థితి ఏర్పడిందన్నారు.కొనుగోలు దారులులేక పండినపంటను అమ్ముకోలేని నిస్సహాయ పరిస్థితి రైతులలో ఏర్పడిందన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో రైతులతోమాట్లాడి వారిలో మనోధైర్యం కల్పించి ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకు గుంటూరు మిర్చి యార్డ్ కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెళ్లారన్నారు.అయితే మాజీ ముఖ్యమంత్రిగా జెడ్ ప్లస్ సెక్యూరిటీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కల్పించాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో భద్రతను కల్పించలేదని విమర్శించారు. సెక్యూరిటీ ఇవ్వకుంటే జగన్ బయటకు రారు అన్నది వారి భావన అని అలాంటి వాటికి బెదరమని ప్రజలకు అండగా ప్రజా పోరాటాలకు వైసీపీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా రైతులను పరమర్శించేందుకు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి వెళ్తే ఇల్లిగల్ యాక్టివిటీ అంటున్నారని ఇల్లిగల్ యాక్టివిటీ అంటే అర్థం ఏమిటని ప్రశ్నించారు.వైఎస్ జగన్.మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ కు పోయే వరకు చంద్రబాబు నాయుడులో చలనంలేదని విమర్శించారు.నేడు ఢిల్లీలో మిర్చికి గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్రంతో మాట్లాడుతున్నానని చెపుతూ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కేంద్రం మద్దతు ధర ప్రకటించినా ఆ ధరకు కొనాలన్న ఇంగిత గ్యానం కూడా కూటమి ప్రభుత్వానికి లేదని విమర్శించారు.గతంలో వైసీపీ పాలనలో కేంద్రం ఇవ్వకున్నా 24 రకాల పంటలకు వైసీపీ ప్రభుత్వామే మద్దతు ధరకు కొనుగోలు చేసేదని గుర్తు చేశారు. రైతులను అదుకోకపోతే రైతుల పక్షాన వైసీపీ ఉద్యమిస్తుందని జరగబోయే వాటికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అదే ఏడిసిసి బ్యాంక్ లో రైతులు 20 ఏళ్ల క్రితం తీసుకున్న ఋణాలు చెల్లించాలని నోటీసులు ఇస్తున్నారని ఋణాలు చెల్లించకుంటే భూములు వేలం వేస్తామని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే ఆ ప్రక్రియను ఆపాలని అయన డిమాండ్ చేశారు.అదే విధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు పర్యటనలో చిన్నారి ఆప్యాయత చూపితే ఆ చిన్నారితోపాటు వారి కుటుంబాన్ని టీడీపీ సోషియల్ మీడియాలో ట్రోల్ చేయడానికి సిగ్గనిపించలేదా అని ప్రశ్నించారు.అమ్మవడీ వస్తోందో లేదో నారాయణ, చైతన్య కాలేజ్ లు,పాఠశాలల వద్దకు వెళ్తే మీకే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అలమూరు శ్రీనివాసరెడ్డి,బూత్ కమిటీల జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్నాథ్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ,బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గోగుల పుల్లయ్య, యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి,సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షులు కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ లేదా పిల్లకాలువల నిర్మాణాలు పూర్తయిన తర్వాత లైనింగ్ పనులు చేసుకోండి.

రాప్తాడు మాజి ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పెన్నానదిలో ఇసుకను తోడుకునే విషయంలో ఉన్న ఉత్సాహం పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావడంలో పరిటాల సునీత చూపించడం లేదు అని మాజి ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హంద్రినీవా కాలువ లైనింగ్ పనులు ఆపాలని పార్టీలకు అతీతంగా రైతులు జంగిల్ క్లియరెన్స్ చేస్తున్న వాహనాలను ఆపుతున్నారు. తగరకుంట,పాతపాళ్యం సర్పంచ్ లు, కొందరురైతులువెళ్లి లైనింగ్ పనులను అడ్డుకున్నారు. వాస్తవాలను ప్రజలముందు ఉంచడంతో మేము సక్సెస్ అయ్యాం. కాలువకు కాంక్రీట్ లైనింగ్ వేస్తే దాదాపు 20 కిలోమీటర్ల దూరం వరకు భూగర్భ జలాలు తగ్గిపోయి పంటలపై తీవ్రప్రభావం పడుతుంది. బోర్లు ఎండిపోతాయి. రైతులు వలసలు వెళ్లే పరిస్థితులు వస్తాయని గతంలో అనేకమార్లు విజ్ఞప్తులు చేశామన్నారు.కమ్యూనిస్టు పార్టీల సోదరులూ, రైతు సంఘాలు, రైతు కూలీ నాయకులు, టిడిపి,బిజెపి,జనసేప పార్టిల రైతులు కూడా విజ్ఞప్తి చేస్తున్నా. పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడదాం. హంద్రినివాకాలువ కింద ఉన్న గ్రామాలను రేపటినుంచి సందర్శిస్తాం. అనుమతులకోసం కోర్టును ఆశ్రయించామని,ఆరునూరైనా ప్రభుత్వం లైనింగ్ పనులు చేయాల్సిందేనని పట్టుబట్టి మరీ ఒప్పందాలుకూడా చేసుకుంది. జూన్ నాటికి పనులు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. అనంతపురం జిల్లాలోనే దాదాపు 6 లక్షల ఎకరాల వరకు భూగర్భజలాలు పడిపోతాయని చెబుతున్నా అధికారులు, కాంట్రాక్టర్లు ఉత్సాహంగా పనులు చేస్తున్నారని,ఎమ్మెల్యే లకు చిత్తశుద్ధి ఉందా శ్రీశైలం డ్యాంలో 80 టిఎంసిల నీళ్లు ఉన్నాయి. రోజూ సగటున ఇరు రాష్ట్రాలు అరటి

02ATP27_02ATP27.qxd 21-02-2025 PM 10:45 Page 1

ఫ్యాన్ గుర్తుపై గెలిచి అమ్ముడు పోయారు

ఫిరాయింపు కౌన్సిలర్లపై వైస్‌చైర్మన్ ఫైర్

హిందూపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైస్ చైర్మన్ జబీవుల్లా

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఫ్యాన్ గుర్తు పై గెలిచిన కౌన్సిలర్లు డబ్బులకు అమ్ముడుపోయి తెలుగుదేశం పార్టీలో చేరారని పార్టీ ఫిరాయింపుదారులపై వైస్ చైర్మన్ జేబీవుల్లా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారాలనుకుంటే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి ఉంటే ప్రజలు కూడా హర్షించే వారని అన్నారు. శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా 7 వార్డు కౌన్సిలర్(టిడిపిలో చేరిన వైసీపీ కౌన్సిలర్) చైర్మన్ పోడియం వద్దకు వచ్చారు. తాను వైసీపీలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని టిడిపిలో చేరిన కొద్ది రోజులకే ఎమ్మెల్యే బాలయ్య ఆశీస్సులతో వెంటనే జరిగాయని అన్నారు. కౌన్సిల్ సమావేశం రాజకీయం చేయవద్దని, పార్టీ ఫిరాయించడానికి.. ఏమేం జరిగిందో తాను నోరు విప్పితే మీరంతా సిగ్గుపడాల్సి ఉంటుందని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. దీంతో మరోసారి కౌన్సిల్లో తీవ్ర వాగ్వివాదం జరిగింది. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని సారీ చెప్పాలని 7 వార్డు కౌన్సిలర్ డిమాండ్ చేశారు. చైర్మన్ రమేష్ జోక్యం చేసుకుంటూ సభలో హుందాగా అందరూ వ్యవహరించాలని కోరారు.

శ్రీనివాసులు పార్థివదేహానికి నివాళులర్పించిన కన్వీనర్

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న దృశ్యం

మండలం గోవిందయ్య దొడ్డి గ్రామ వైసీపీ కార్యకర్త డ్రైవర్ శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ పి డి తలారి రంగయ్య ఆదేశాల మేరకు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించిన కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డిడ్రైవర్ శ్రీనివాసులు మరణ వార్త తెలుసుకున్న ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి , కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి , పి మంజునాథ్ , ఎంపీటీసీ ఎస్ బుసప్ప , శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగాఢ సానుభూతి తెలియజేసి పార్టీ మీకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేసి దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందించినారు. అలాగే వైసిపి నాయకులు, దేవన్న, మాముడూరు అయ్యన్న, టవల్ వెంకటేశులు, వేపులపర్తి వైఎస్ఆర్ శరణప్ప, యు. మహాలింగ , మంజు తదితరులు పాల్గొని శ్రీనివాస్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూ

బ్రహ్మ సముద్రం.ఫిబ్రవరి.21 ప్రభాతవార్త

ఇంటర్వ్యూ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని మండల పరిషత్‌కార్యాలయంనందు ప్రభుత్వం మండల మునకు కేటాయించిన. స్వయం ఉపాధి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి 46. యూనిట్లకు గాను మండల వ్యాప్తంగా 252 దర కాస్తులు అందాయి వాటిలో ఇంటర్ వ్యులకు 77 మంది దరఖాస్తు దారులు హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో.వేపులప ర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్. బొమ్మగానిపల్లి సిండికేట్ బ్యాంక్ మేనేజర్ గుమ్మాగట్ట భూపసముద్రం ఎపిజిపి బ్యాంక్ మేనేజర్లు హాజరై హాజరయిన దరఖాస్తుదారు లకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది కార్య క్రమంలో ఎంపిడిఓ నందకిషూర్,బ్యాంక్ మేనేజర్లు దరఖాస్తు దారులు హాజరయ్యారు.

మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి.

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

మృతి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి.

డి.హీరేహాళ్ మండలంలోని హీర్తేహాళ్ గ్రామ శివారుల్లో బళ్లారి నుండి రాయదుర్గంకు వెళ్లే రహదారి పక్కన చర్చిసమీపంలో మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. గతరెండు రోజుల నుండి మతిస్థితిమితం లేకుండాఈ ప్రాంతం లో తిరుగుతూ శుక్రవారం ఉదయం వరకు తిరుగుతూ మధ్యహ్న సమయంలో మరణించినట్లు చుట్టు పక్కల పొలాల వారు సమాచారం అందించినట్లు ఎస్సై చెప్పారు. తమకు అందిన సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది చుట్టుపక్కల వారితోపాటు వెళ్లి చూడగా మరణించి ఉన్నాడని, మృతుడి శరీరం పై షర్టు, ఒక టవల్ కలదని, మృతుడి కుడిచేతిపై సుమలత అనే పేరు ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మరణించిన వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే డి.హీరేహాళ్ పోలీసులకు సమాచారం అందించాలని మృతుని కుటుంబ సభ్యులు సంప్రదించగలరని, ఏదైనా సమాచారం తెలిసిన వారు ఈ మోబైల్ నెంబర్ 9490109174 తెలపాలని ఎస్సై సూచించారు.

వడదెబ్బ మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన

సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిధి లోని గువ్వలగుట్టపల్లి నందు శుక్రవారం వడదెబ్బ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం పుట్టపర్తి పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని,కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరిగా తీసుకెళ్లాలని, తరచూ నీరు, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్ల మీద అమ్మే చల్లని,రంగు పానీయాలు, కలుషిత ఆహారం తీసుకోరాదని పేర్కొన్నారు. తాజా కూరగాయలని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలని,నీరు, పళ్ల రసాలు,కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, భోజనం మితంగా తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని, పౌష్టి కాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలనీ, ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పోషక ఆహారం తీసుకొని ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమములో సామజిక ఆరోగ్య కార్యకర్త నగేష్, సబ్ యూనిట్ అధికారి రమణయ్య, ఎం ఎల్ హెచ్ పి సత్యమ్మ, ఆరోగ్య కార్యకర్త పుష్ప, ఆశా కార్యకర్త లక్ష్మీ నరసమ్మ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

సభను ఉద్దేశించి మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

స్థానిక ఎస్.వి.జి.ఎమ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని తెలుగు మరియు హిందీ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. కళాశాల అధ్యక్షులు డాక్టర్ డి.జయరామరెడ్డి మాట్లాడుతూ మాతృభాషా భావవ్యక్తీకరణకే కాదు అది వ్యక్తి వికాసానికి జాతి పురోభివృద్ధికి సంకేతంగా ఉంటుంది అని ప్రతి ఒక్కరు మాతృభాషాను గౌరవించాలని తమ సందేశంలో తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేషయ్య అలతి పదాలతో తెలుగు భాషాలో ఎటువంటి భావాన్నైనా ప్రదర్శించ వచ్చని తెలుగు కవితలు, పద్యాలు పాడి వినిపించారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎం.టి.జ్యోత్స్న మాట్లాడుతూ జాతి సంస్కృతికి సంప్రదాయాలకు భాష చిహ్నమని, జాతి అభికృద్ధికి నాగరికతకు మాతృభాషా మూలస్థంబం లాంటిదని మాతృభాషను విస్మరిస్తే అది వ్యక్తి పథనానికి కారణమవుతుందని తెలిపారు. హిందీ శాఖ అధ్యాపకులు షౌకత్ అలీ మాతృభాషాఅవశ్యకత, ప్రయోనాలు మరియు అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం జరుపుకొనుటకు గల ముఖ్య కారణాన్ని వివరించారు. తెలుగు అధ్యాపకులు గోపి మాట్లాడుతూ పరభాష ద్వారా నేర్పే విద్య సోపానాలు లేని సౌధ్యం వంటిదని ప్రాథమిక విద్య అభ్యాసం అంతా మాతృభాషలో కొనాగితే విద్యార్థికి సృజనాత్మకత పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కవిత, డాక్టర్ శశికిరణ్, డాక్టర్ రవిశంకర్, సుదాకర్, జయమ్మ, రామాంజనమ్మ, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేష్ మరియ విద్యార్థిని విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

కేటీఎస్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం..

బహుమతులు ప్రధానం చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రఘురామమూర్తి ప్రసంగిస్తూ, ఒక జాతి మాతృభాష ఆ జాతి ఉనికిని సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడుతుంది. భావ వ్యక్తీకరణకు మాతృభాష ఉపయోగపడినట్లుగా పరభాష ఉపయోగపడ దన్న సత్యాన్నిగ్రహించి మాతృభాషను ప్రేమించాలని, మాతృభాష నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల భాషా అధ్యాపకులు మాతృభాష పై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ తమ మాతృభాష బెంగాలీని కాపాడుకోవడానికి, అధికారిక భాషగా సాధించుకోవడానికి తూర్పు పాకిస్థాన్ ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రజలు చేసిన ప్రాణత్యాగాన్ని స్ఫూర్తిగా తనుకోవాలని, ఐక్యరాజ్య సమితి సంస్థ యునిస్కో దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మాతృభాషల వైవిధ్యాన్ని పరీక్షించడానికి 1999 ఫిబ్రవరి 1 అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కవితలు, సామెతలు, జానపద గేయాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమానాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసుల, తెలుగు అధ్యాపకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, డి.నారాయణ,అంగ్ల అధ్యాపకులు సునీల్ కన్నా, దేవదాస్, పాలరాజ్, బాబు, ఎన్ఎస్ఎస్ పిఓ దొడ్డ నాగప్ప, ఉమర్ షరీఫ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో గర్భిణీ కు రక్తదానం చేసిన మాజీ సైనికుడు

కళ్యాణదుర్గం రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



తస్లీమా అనే గర్భిణీ మహిళకు రక్తదానం చేస్తున్న మాజీ సైనికుడు

పట్టణంలోని తస్లీమా అనే మహిళకు డెలివరీ సమయంలో అత్యవసరంగా (తీ)రక్తం అవసరం ఉందని రెడ్డి సంఘం అధ్యక్షులు కంబాల తిమ్మారెడ్డి తెలిపిన వెంటనే స్పందించి అనంతపురం వెళ్ళి రక్తదానం చేసిన కళ్యాణదుర్గం సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సేకూరి అమర్నాథ్ రెడ్డి ఇండియన్ ఆర్మీ లో విధులు నిర్వహిస్తున్నప్పుడు దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహించాడు. పదవీ విరమణ చేసిన తరువాత కూడా ప్రజల కోసం సేవ చేస్తూనే వుంటాము అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం లో ఎవరికైనా బ్లడ్ అవసరం వచ్చినప్పుడు సమయానికి రక్తదానం చేసే వాళ్ళు దొరకక ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు అని తెలిపారు .కళ్యాణదుర్గం లో రక్తదానం చేసేవాళ్ళు ఉన్నప్పటికీ బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని బ్లడ్ బ్యాంక్ అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని బ్లడ్ బ్యాంక్ నిర్మించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఇష్టంగా చదవండి..పరీక్షల్లో మంచి మార్కులు సాధించండి

-శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు

గోరంట్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రత్యేక పూజల్లో ప్రిన్సిపాల్

సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భక్తవత్సలం మాట్లాడుతూ మార్చిలో జరగబోయే పరీక్షల్లో విద్యార్థులు తమ బాధ్యతను గుర్తుంచుకుని ఇష్టపూర్వకంగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. అనంతరం సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు ఆజాద్, జునీద్‌బాష, కవిత, బాలమోహన్, అరవింద్, హరీష్, నందగోపాల్, శాంతి, శ్వేత, లక్ష్మీ, నౌరీష్, సుహాసిని, రిజ్వానా, తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్ల పనుల టెండర్‌లో అధికార పార్టీ అవినీతి

రీకాల్ చేయకుండా ఒకరికే ఎలా ఇచ్చారు

నిలదీసిన వైసిపి కౌన్సిలర్ శివ

హిందూపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

నిలదీస్తున్న వైసిపి కౌన్సిలర్ శివ

మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నివారించేందుకు కొత్త పైపులైన్లు, ఇతర పనుల కోసం అడ్వర్స్ సీజనల్ గ్రాండ్స్ కింద దాదాపు రూ. 2 కోట్ల విలువైన అభివృద్ధి పనుల టెండర్లు లో అధికార పార్టీ రూల్స్ ను పక్కనపెట్టి అవినీతికి పాల్పడిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కౌన్సిలర్ ఎన్.ఎ.శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణంలోని 38 వార్డుల్లో నీటి సరఫరా అభివృద్ధి పనుల పై రూపొందించిన టెండర్లపై హాట్ హాట్ గా సమావేశం జరిగింది. అన్ని వార్డులలో చేపట్టనున్న టెండర్ లో అధికారుల రూపొందించిన అంచనా వ్యయం కంటే అదనంగా 4.5 శాతం వేసిన కాంట్రాక్టర్ కి పనులు అప్పగిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆన్లైన్లో టెండర్లు జరిగినప్పటికీ టెండరు వేసిన ఫస్ట్ కాల్ లోనే ఒక వ్యక్తికే పనులు కేటాయించడం తప్పని గుర్తు చేశారు. ఒకరు మాత్రమే టెండర్ వేస్తే రూల్ ప్రకారం మూడుసార్లు టెండర్ పిలవాల్సి ఉంటుందని అయినప్పటికీ ఒకరే వేస్తే నాలుగోసారి టెండర్ పిలవాల్సి ఉంటుందన్నారు. వీటన్నిటినీ దొంగలు తొక్కి ఎలా పనులు ఇస్తారని, ఎక్సెస్ టెండర్ వల్ల సుమారు 20 లక్షల రూపాయలు మున్సిపాలిటీ సొమ్ము దుర్వినియోగం అవుతుందని అన్నారు. ఈ విషయంలో రూల్ పొజిషన్ చెప్పాలని మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్లను ప్రశ్నించినప్పటికీ వారి నుంచి సరైన సమాధానం రాకపోవడం రాలేదు. మున్సిపల్ చైర్మన్ రమేష్ దీనిపై స్పందిస్తూ ఈ నిధుల గతంలోనే వచ్చినప్పటికీ వినియోగించుకోకపోవడం వల్ల నిరుపయోగమయాయని.. అభివృద్ధికి అడ్డుపడి నిధులు వెనక్కి వెళ్లేలా చేయవద్దని సూచించారు. శివకు మద్దతుగా వైస్ చైర్మన్ జబీవుల్లా, వైసీపీ ఫ్లోర్ లీడర్ ఆసిఫ్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వెంకట నాగేంద్రబాబు మొదలగు వారు మాట్లాడగా టిడిపి కౌన్సిలర్లు రాఘవేంద్ర తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ఎక్కడ అవినీతికి పాల్పడలేదంటూ వాగ్వాదానికి దిగారు. దీంతో ఈ అంశాన్ని రద్దు చేయాలని కోరుతూ వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు అందరూ డీసెంట్ నోటీస్ ను చైర్మన్, కమిషనర్ కు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రామచంద్ర, షాజియా తదితరులు ఉన్నారు.

నేడు పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

పుట్టపర్తి టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గం లోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరు, పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుట్టపర్తి లో ఎమ్మెల్యే నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు.

ఆ పల్లె పేరు ఢిల్లీ దాకా.... ఆ పల్లెకేది తారు రోడ్డు

-సొంత నిధులతో పెరుమాళ్లపల్లి గ్రామ రోడ్డుకు మట్టితో మరమ్మతులు

-మాజీ మంత్రి ఉషశ్రీ ఆదేశాలతో రోడ్డుకు మరమ్మతులు

-సర్పంచు అశ్వర్థరెడ్డి ఆధ్వర్యంలో..మండల యువ వైసిపి నాయకుడు సంపత్ సమక్షంలో రోడ్డు పనులు

గోరంట్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రోడ్డు పనులు చేపడుతున్న నాయకులు

ఆ మారుమూల పల్లె పేరు ఢిల్లీ నుండి గల్లీ దాకా గుర్తింపు. కానీ ఆ పల్లెకు ఇప్పటి వరకు తారురోడ్డు లేకపోవడం విడ్డూరం. అలాంటి రోడ్డుకు సొంత డబ్బులతో మరమ్మతులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. బాధ్యత కలిగిన సర్పంచు గోరంట్ల మండలం వెంకటరమణపల్లి నుండి పెరుమాళ్లపల్లికి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా వుంది. వాహనదారులు, విద్యార్థులు, తదితరులు నిత్యం ప్రయాణించే ఈరోడ్డు అధ్వాన్నంగా వుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి, వైసిపి పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీచరణ్‌కు తెలియచేశారు. వెంకటరమణ పల్లి సర్పంచు అశ్వర్థరెడ్డి, యువనాయకులు సంపత్ వెంటనే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండని ఉషశ్రీ ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం ఉదయం పులేరు నుండి పెరుమాళ్లపల్లికి వెళ్లే 3 కిలోమీటర్ల రోడ్డును వారు దగ్గరుండి జెసిబితో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ప్రజలకు ఏకష్టం వచ్చినా వైసిపి తరుపున మేము ముందుంటామని ప్రజల కష్టాలు తీర్చడానికి అహర్నిశలు కష్టపడతామన్నారు. ఈ సందర్భంగా సర్పంచు అశ్వర్థరెడ్డి, యువ నాయకుడు సంపత్‌లను పలువురు అభినందిస్తున్నారు.

విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకోవాలి

రాయదుర్గం రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

విద్యార్థులు తొలి దశలోనే మంచి నడవడికను అలవర్చుకుంటే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎంఈఓ నాగమణి ఎంపీడీవో కొండన్న పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చదం గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో మాతృభాష దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఎన్ఆర్ఐ వాసవి అండ్ లర్న్ హెల్ప్ కోఆర్డినేటర్ శ్రీ ప్రసాద్ స్నేహితుల ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన 25000 విలువచేసే 630 తెలుగు నవల కథల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నాగమణి ఎంపీడీవో కొండన్న పాల్గొని మాట్లాడారు విద్యార్థులు తొలిదశలోనే పుస్తకాలు చదవడం వంటి వాటికి అలవాటు పడితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న అవకాశాలున్నాయన్నారు. ప్రతి విద్యార్థి కథల పుస్తకాలను చదివే అలవాటును చేసుకోవాలన్నారు. ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు చదివి పిల్లలకు కథల పుస్తకాలను నవాళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హేమలత రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గర్భవతుల ఆకలి తీర్చడం పూర్వజన్మ పుణ్యం

-లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భవతులకు కీ॥శే॥రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజసేవకులు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ దాదాపు 60 మందికి పౌష్టికాహారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి పేరు మీద గర్భవతులకు భోజనం అందచేయడం నా అదృష్టమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది, గర్భవతులు, చైర్మన్ రామానందన్, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

రాయితీ రుణాలపై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గుత్తి మున్సిపాలిటీకి సంబంధించి బిసి, ఈబిసి, కాపు, జెనరిక్ మెడికల్ బిసి, ఈబిసి కార్పోరేషన్ల ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా వెల్లడించారు. గుత్తి మున్సిపాలిటీకి ప్రభుత్వం ద్వారా 56 యూనిట్లు మంజూరు కాగా వీటిలో బిసి-38 యూనిట్లు, ఈబివసి-9, కాపు-7, జెనరిక్ మెడికల్ కేటగిరీలో బిసి-1, ఈబిసి-1 కాగా లబ్ది కొరకు 251 మంది దరఖాస్తులు చేసుకోగా 178 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం శ్రీనివాసరెడ్డి, సిఒలు చంద్రశేఖర్, సురేఖ, గుత్తి మున్సిపాలిటీ కార్పోరేషన్ సంబంధిత బ్యాంకు అధికారులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న మండల అధికారులు

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలకు 8 మంది బ్యాంకు అధికారులు శుక్రవారం నిర్వహించారు. వివిధ కార్పోరేషన్‌లకింద స్వయం ఉపాధి రుణాల కింద 297 మంది దరఖాస్తు చేసుకున్నారని మండల అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఇంటర్వ్యూ లకు 138 మంది హాజరయ్యారు. వారి సర్టిఫికెట్లను పరిశీలించారు. అందులో భాగంగా బ్యాంకు అధికారులు త్వరలోనే ఎన్నికైన వారిని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, మండల కన్వీనర్ ప్రసాద్, మల్లికార్జున, తిమ్మప్ప, బాలాజీ, లక్ష్మీనారాయణ, తెలుగుదేశం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలను నిర్వహించిన శ్రీనివాస విద్యానికేతన్

బెలుగుప్ప, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేస్తున్న విదేశీయులు

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో ట్రాన్స్ డెండెల్ వెంయిటెనెన్స్ గ్లోబల్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ శిక్షకులైన న్యూజిలాండ్‌కు చెందిన మైకెల్, డెన్మార్క్‌కు చెందిన డొనమిక్ పేర్లా రావడంతో క్విజ్ పోటీలు నిర్వహించారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలో భావోద్వేగ స్థిరత్వం, సృజనాత్మకంగా మేధాసామర్థ్యాన్ని పెంచే విప్లవాత్మకమైన పద్ధతిని, అందులోభాగంగా

ఎస్‌వి కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ.. భాష అనేది మనం తరతరాలుగా కలిసి ఉమ్మడిగా జీవిస్తున్నామని తెలియపరుస్తుంది. భాష అనగా తరతరాలుగా ఉమ్మడిగా జీవిస్తున్న మనుషులు పని సందర్భంలో, పంపకాల సందర్భంలో సంతోషాల సందర్భంలో, గొడవల సందర్భంలో భావోద్వేగ సందర్భంలో అరుపులు, ఒకే భాష మాట్లాడే వారు తరతరాలుగా కలిసి జీవిస్తున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎ.వి .ప్రసాద్ మాట్లాడుతూ.. పరిణామ క్రమంలో ఇప్పటికి బ్రతికున్న భాష తెలియజేస్తున్నది ఏమంటే ఏ జాతి (ఒకే భాషా మాట్లాడే మానవ సమాజం) అయితే వారి జీవనానికి అభివృద్ధి చెందిన చెందుతున్న పరికరాలను ఉపయోగిస్తున్నాయో అవి మాత్రమే మనుగడలో ఉత్తేజకరంగా ఉన్నాయి. తెలుగు అధ్యాపకులు డా.ఇ. మురళీధం రావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో భాష మారడం ఉండాలంటే అధునాతన పరికరాలు ఉపయోగించే జాతిగా ఉండాలి. అలాంటి జాతులతో అనుసంధానం కలిగి ఉండాలి. మాతృభాషను కాపాడు కోవాలంటే అధునాతన పరికరాలతో మమేకం కావడం, అలాంటి భాషలతో అనుసంధా నం కావడం మాత్రమే మార్గం అని హితవు పలికారు. ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏఓ శ్రీనాథ్, జి.రాకేష్, సంస్కృతి అధ్యాపకులు డా.ఎ. ఆదెప్ప, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

: మాట్లాడుతున్న కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి

గ్రూప్-2 ఎగ్జామ్స్‌లో ఉన్న రోస్టర్ పాయింట్స్‌ను ప్రభుత్వం వెంటనే సవరించాలి

ఎఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోషకుమార్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

గ్రూప్-2 ఎగ్జామ్స్‌లో ఉన్న రోస్టర్ పాయింట్స్‌ను ప్రభుత్వం వెంటనే సవరించిన తరువాత మెయిన్స్ ఎగ్జామ్స్ జరపాలని గ్రూప్ అభ్యర్థులు అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 23న జరిగే ఎగ్జామ్ వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని అనంతపురం అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా గ్రంథాలయ, వివిధ స్టడీ సెంటర్స్ వద్ద అభ్యర్థులు నిరసన ప్రదర్శనలు చేస్తూ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ వినోద్‌కుమార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 పరీక్షల్లో రోస్టర్ లోపాలు ఉన్నాయని, పరీక్షలో జరిగిన తప్పిదాలను సరిచేసి మరొ కసారి గ్రూప్-2 పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, జిల్లా నాయకులు శ్రీని వాస్, రాంబాబు, గ్రూప్-2 అభ్యర్థులు, నవీన్, ఓంకార్, ఫణి, ఈశ్వర్, బాలాజీ, తిరుపతయ్య, అభ్యర్థులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఎఐవైఎఫ్ నేతలు

ఘనంగా మాతృభాష దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాల తెలుగు ఆంగ్ల శాఖల, తెలుగు భాషా వికాస ఉద్యమ సంస్థల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగు తల్లి కూడలిలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత మాట్లాడుతూ.. అన్ని భాషలను గౌరవించుకుందాం మాతృ భాషను కాపాడుకుందాం అన్నారు. తెలుగు భాషను డిగ్రీ స్థాయిలో నాలుగు సెమిస్టర్‌లలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ నగరూరు రసూల్ మాట్లాడుతూ.. మాతృభాషలో విద్యా బోధన విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల డిగ్రీ స్థాయిలో నాలుగు సెమిస్టర్లు ఉన్న స్థానంలో కేవలం ప్రస్తుతం రెండు సెమిస్టర్లకే పరిమితం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పిఎల్ ఎన్‌రెడ్డి, నగరంలోని ప్రముఖ డాక్టర్ కొండయ్య, తెలుగు భాషా వికాస ఉద్యమ రథసారథి డాక్టర్ జాగర్ల మూడి శ్యామసుందర శాస్త్రి మహీధర్, కళాశాల అధ్యాపకులు ఫిరోజా కిషోర్ సురేంద్ర, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

తెలుగుతల్లి విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

వడదెబ్బపై ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు

- తరిమెల వైద్యాధికారి శంకర్‌నాయక్

శింగనమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లకు, వైద్య సిబ్బందికి తరిమెల సిహెచ్‌సి వైద్యులు డాక్టర్ శంకర్ నాయక్ వడదెబ్బపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండగా ఉన్న రోజుల్లో గొడుగు వాడాలని, నెత్తికి నోటి లేదా రుమాలు పెట్టుకోవాలి, ఉప్పుకలిపిన మజ్జిగ, లేదా గ్లూకోజ్ కలిపిన నీరు తాగవచ్చన్నారు. ఓఆర్‌ను తాగవచ్చన్నారు. వడదెబ్బకు గురైన వారిని శీతల ప్రాంతాలకు వెంటనే చేర్చి తడిగుడ్డతో తుడవాలి, ఐసు నీటిలో బట్టను ముంచి శరీరమంతా తుడవాలి, శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీస్ కంటే లోపలికి వచ్చే వరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఫ్యాన్ కింద ఉంచాలన్నారు. వడదెబ్బకు గురైన వారిలో మార్పులు లేకపోతే శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. ఇంటి నుంచి బయటికి వెళ్లే సమయంలో ఒక గ్లాస్ మంచినీరు తాగాలి, బయటి నుంచి ఇంటికి వచ్చిన వెంటనే ఒక మాదిరైన చల్లని నిమ్మరసం కానీ, కొబ్బరి నీరు తాగాలని తెలిపారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న వైద్య సిబ్బంది

ఉమ్మడి ప్రవేశ పరీక్ష పిజి సెట్‌ను రద్దు చేయాలి

- యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని కాపాడాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఉమ్మడి పిజిసెట్‌ప్రవేశ పరీక్షను రద్దు చేసి యూనివర్సిటీల వారి ప్రవేశాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యా మండలి కార్యాలయం వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తదనంతరం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్, ఓతూరు పరమేష్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు రంగప్ప, బంగి శివ, నాయకులు ప్రణీత, శ్రీను మాధవ్, భీమేష్, షణ్ముఖ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా వంశీగోకుళ్‌రెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు వంశీ గోకుళ్‌రెడ్డికి రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం కార్యదర్శిగా నియ మించారు. ఈ మేరకు రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి కార్యాలయం పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం ఇచ్చిన వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ ఎంపి పెద్దారెడ్డి మిథున్‌రెడ్డికి, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు నాగిరెడ్డికి, జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డికి, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి, మాజీ మంత్రి సాకే శైలజా నాథ్‌కు, పార్టీ పెద్దలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తరిమెల వంశీ గోకుళ్‌రెడ్డి ఎంపిక పట్ల మండల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి

మాతృభాష వెల్లివిరియాలి -: డా. జగర్లపూడి పిలుపు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త)

తెలుగువారందరం తెలుగే మాట్లాడాలని, ఇంట, బయట, విద్య, పరిపాలన తెలుగులోనే జరగాలని తెలుగుభాషా వికాస ఉద్యమ సంయోజకులు డా.జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి, ఉపాధ్యక్షులు డా.కె.కొండయ్య పిలుపునిచ్చారు. మాతృభాషలో కాక ఇతర మాధ్యమంలో చదవడం వల్ల బుద్ధి కుశలతకు లోపం ఏర్పడుతుందని విద్యా శాస్త్రవేత్తలు తెలిపారని, బంగ్లాదేశ్ లో మాతృభాష కోసం జరిగిన బలిదానం మనందరికి కనువిప్పు కావాలని తెలిపారు. తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలర్పించి గౌరవించిన ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల విద్యార్థులు, కార్యదర్శి పి ఎల్ ఎన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సరిత, తెలుగు అధ్యాపకులు డా.రసూల్, ఫైరోజా, సురేంద్ర, కిశోర్ పాల్గొన్నారు.

.టమోటా రైతులు ఆధైర్యపడవద్దు.. ప్రభుత్వమే పంట ను కొనుగోలు చేస్తుంది.ఆలమూరులో టమోటా పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.

అనంతపురం రూరల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :టమోట పంటకు గిట్టుబాటు ధరలు లేవని రైతులు ఆందోళన చెందవద్దని.. ప్రభుత్వమే మీ పంట కొనుగోలు చేస్తుందని రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా ఇచ్చారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామసమీపంలో రైతులు నారాయణ తదితరులు సాగు చేసిన టమోటా పంటను ఆమె పరిశీలించారు. పంటకు ఎంత పెట్టుబడి పెట్టారు.. ఎంత మేర దిగుబడి వచ్చింది.. ప్రస్తుతం ధర ఎంత వరకు పలుకుతోందని ఆరా తీశారు. మొన్నటి వరకు ధరలు బాగా ఉండేవని.. ప్రస్తుతం ధరలు తగ్గిపోయాయాన్నారు. కనీసం మార్కెట్ కు తరలిస్తే.. పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. మార్కెట్లో ప్రస్తుతం 15కిలోల బాక్స్ 50నుంచి వంద రూపాయలు పలుకుతోందని.. అది కూడా మొదటి రకంకి మాత్రమే ఈ ధర ఉందన్నారు. కనీసం 150నుంచి నుంచి 250రూపాయల వరకు ధర ఉంటే.. తమకు గిట్టుబాటు అవుతుందని రైతులన్నారు. ఎమ్మెల్యే సునీత వెంటనే మార్కెటింగ్, ఉద్యాణశాఖ అధికారులతో మాట్లాడారు. ధరలు ఎందుకు తగ్గాయని ఆరా తీశారు. నాందేడ్, నాగపూర్, తెలంగాణ, తమిళనాడు, ఛత్తీస్ ఘడ్ తో పాటు ఉత్తర భరతదేశంలో దిగుబడి ఎక్కువ రావడంతో ఎక్స్ పోర్టు లేక ఇక్కడ ధరలు తగ్గాయని అధికారులు తెలిపారు. ప్రతి ఏటా ఈ సమయానికి పంట దిగుబడి ఉండదని, ఈ సంవత్సరం ఇంకా దిగుబడి ఉండడంతో మార్కెట్ ఎక్స్పోర్ట్ లేక ధరలు పడిపోతు న్నాయన్నారు. దీని వలన రైతులకు నష్టం ఉంటుందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం రైతుల నుంచి టమోటాను కొనుగోలు చేస్తుందన్నారు. అనంతపురం జిల్లా నుండి ప్రభుత్వం టమోటాను కొనుగోలు చేసి విజయవాడ రైతు బజార్లకు సరఫరా చేస్తుంద న్నారు.

కోర్టు రోడ్‌లోని శ్రీ చైతన్య విద్యార్థినికి భారతనాట్యంలో దక్కిన అరుదైన గౌరవం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలల విద్యార్థులు 3వేల మందికిపైగా భరతనాట్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, నృత్య గోల్డెన్ స్టార్ రికార్డు, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులు సంయుక్తంగా రికార్డు ను నమోదు చేశారు. 3000 మంది చిన్నారు లలో శ్రీచైతన్య విద్యార్థిని మూడవ తరగతి చదువుతున్న గగన శ్రేయ ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ చిన్నారిని శ్రీ చైతన్య పాఠశాలల ఏజిఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇంత చిన్న వయస్సులోనే ఇన్ని రికార్డులను సాధించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపి వారికి కూడా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, ఏఓ గోపాల్ డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, ప్రైమరీ ఇన్‌చార్జ్ భారతి పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా

- అనంత ఎంపి అంబికా లక్ష్మినారాయణ

శింగనమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా అందిస్తోందని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పేర్కొ న్నారు. శుక్రవారం జిల్లా కేం ద్రంలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 5,37,157 రూపాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, కలకాలం ఆయనే సీఎంగా కొనసాగి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఎంపి ఆకాంక్షించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలతం జంతులూరు గ్రామానికి చెందిన దూదేకుల కరీంబి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు.

: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

క్లస్టర్ సమావేశాలు ఒక్కరోజులోనే పూర్తిగా నిర్వహించాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

క్లస్టర్ సమావేశాలు ఒక్కరోజు పూర్తిగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు జి.వెంకటేషులు డిఈఓ ప్రసాద్‌బాబుకు శుక్రవారం కళ్యాణ దుర్గం వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యా విధానాల పర్యవేక్షణ, విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా క్లస్టర్ సమావేశాలకు ప్రాముఖ్యతనిస్తూ ఒక్కరోజు పూర్తిస్థాయిలో క్లస్టర్ సమావేశాలు నిర్వహించాలన్నారు.

డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో అశోక్ నగర్ మెయిన్ రోడ్డుకు మోక్షక్షం

- గత 10 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న పనులు - ఎమ్మెల్యే చొరవతో 11 మీటర్ల వెడల్పుతో రోడ్డు పనులు ప్రారంభం - ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు, టీడీపీ నాయకులు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పదేళ్లుగా నెలకొన్న రోడ్డు సమస్య.. ఎంత మందికి చెప్పినా ప్రయోజనం లేదు.. స్థానికులే కాకుండా నిత్యం వేలాదిగా తిరిగే వాహనదారుల ఇబ్బందులు, ఇలాంటి సమస్యలకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారు. నగరంలోని అశోక్ నగర్ బ్రిడ్జి నుంచి హౌసింగ్ బోర్డు వెళ్లే మార్గంలో పదేళ్లుగా రోడ్డు సమస్య ఉంది. వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం జరగలేదు. ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం పేరుతో నేరుగా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అశోక్‌నగర్ రోడ్డు సమస్య ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. 27వ డివిజన్ మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ, స్థానికులు వెళ్లి సమస్యను వివరించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చూశారు. 11 మీటర్లు వెడల్పుతో రోడ్డు పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయి. మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ టీడీపీ నాయకులతో కలిసి నేడు పనులను పరిశీలించారు. మరికొన్ని రోజుల్లో పనులు కూడా పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అశోక్‌నగర్, హరిహర నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ దగ్గుపాటికి కృతజ్ఞ తలు తెలిపారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం చూపారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ షాకీర్, డీఈ సుభాష్, రజక కార్పోర ఏషన్ డైరెక్టర్ పరమేశ్వర్, డివిజన్ అధ్యక్షులు సరిపూటి శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్‌బికె నారాయణస్వామి, సిరిసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న టిడిపి నేతలు

అవార్డుతో మరింత బాధ్యత పెంచింది.వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లండన్ సంస్థకు నా కృతజ్ఞతలు మీడియా సమావేశంలో బీసీ నేత రమేష్ గౌడ్

అనంతపురం,సిటీ, ఫిబవరి 21 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సంస్థ అందించిన ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత చిట్లూరి రమేష్ గౌడ్‌ను పలువురు అభినందించారు. శుక్రవారం నగరంలోని జేఎన్‌టీయూ సమీపాన గల ఆయన నివాసం వద్ద అభినందన సభ ఏర్పాటు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజా సంఘాల తోపాటు, విద్యార్థి నేతలు, కుల సంఘాల పెద్దలు సైతం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన బీసీ రమేష్ గౌడ్‌ను శుభాకాంక్షలతో ముంచెత్తారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి సత్కరిం చారు. ప్రపంచస్థాయిలో అనంత్త కీర్తి చాటేలా సేవలందించిన రమేష్ గౌడ్‌ను అభినందనలతో ముంచెత్తారు. అనంతరం మీడియాతో అవార్డు గ్రహీత రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తన 14 ఏళ్ల సుధీర్ఘ ప్రయాణంలో అసమానతలు లేని సమాజం కోసం ఓ పక్క ఉద్యమిస్తూనే.. మరోపక్క నాకున్న చిన్నపాటి శక్తి సామర్థ్యాలతో అందరికీ అందుబాటులో ఉంటూ.. నిరంతరం ఏదో ఒకవిధంగా సమాజంలో ఏదైనా అవసరమైన వారికి తనవంతుగా ఉడతా భక్తిగా సహాయ సహకారాలు అందించానన్నారు. తనకు సంబంధించి వ్యక్తిగత జీవితంలో చేసిన సేవా కార్యక్రమాల పట్ల ఏనాడూ మోతాదుకు మించి పబ్లిసిటీ చేసుకోలేదన్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డులు కానీ, సత్కారాలు కానీ చేసుకోలేదన్నారు. తాను నమ్ముకున్న సిద్ధాంతానికి అనుగుణంగా పబ్లిసిటీ లేకుండా చేసిన సేవా కార్యక్రమాలు చేసినందుకు, ప్రజలను ప్రభావితం చేసే విభాగంలో తనకు ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ అవార్డు అందించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సంస్థకు, దుబాయిలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్న పలు దేశాల ప్రముఖులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే ఈ అవార్డు రావడానికి తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ.. ఏళ్ల తరబడి తన అడుగులో అడుగు వేసుకుంటూ, ఎలాంటి స్వార్థపు నిర్ణయాలు తీసుకోకుండా తనతో నడుస్తున్న నాతోటివారికి, పెద్దలకు రుణపడి ఉంటా నన్నారు. తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో తాను క్రియాశీలకంగా పని చేస్తున్నప్పుడు ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజం అభివృద్ధి, సమాజ హితం కోసం పాటుపడుతానని, పెద్దల సహకారంతో మరింత సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఎస్సీ జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుళ్లాయప్ప, ఎమ్మార్పీఎస్ జెన్నే చిరంజీవి, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్, అఖిల భారత స్టూడెంట్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ, కూర్మి సంఘం నాయకులు మహదేశ్, మత్స్యకారుల సొసైటీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వాల్మీకి నగేష్ తదితరులు మాట్లాడుతూ.. ప్రపంచస్థాయిలో అనంత కీర్తిని ఇనుమడి రపజేసిన బీసీ యంగ్ లీడర్ రమేష్ గౌడ్ అభినందనలు తెలియజేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఓ పక్క ఉద్యమాలు చేస్తూనే.. పేద ప్రజల కోసం తనవంతు సహాయం చేస్తున్న బీసీ రమేష్ గౌడ్ సేవలకు అంతర్జాతీయస్థాయి అవార్డు దక్కడం సంతోషంగా ఉందన్నారు. బడుగుల కోసం చేసిన ఆయన ఉద్యమాల్లో మేము సైతం పాలుపంచుకోవడం గర్వంగా ఉందన్నారు. ఆయన భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాల నాయకులు, రమేష్ గౌడ్ సన్నిహితులు పాల్గొన్నారు.

బీసీ రమేష్ గౌడ్ ను సన్మానిస్తున్న నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ రమేష్ గౌడ్.

అసౌకర్యాల మధ్య విద్యార్థుల విద్య.. విద్యార్థుల బాధలు వర్ణనాతీతం

- ఎంఈఓ నిర్లక్ష్యానికి రూ.లక్షల నిధులు వెనక్కి - ప్రభుత్వమా విద్యార్థులకు ఏదీ భరోసా..?

- రామగిరి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్

పామిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో రాజ్యమేలుతున్న సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కారానికి చర్యలు చేపట్టాకపోవటం కారణంగా అసౌకర్యాల మధ్య విద్యనభ్యశిస్తున్న విద్యార్థుల బాధలు వర్ణణాతీతం. మండల పరదిలోని రామగిరి ప్రాథమి కోన్నత పాఠశాలలో 8వ తరగతి వరకూ విద్యనభ్యశిస్తున్న విద్యార్థుల విద్యకు అవసరమైన అనువైన తరగతి గదులు లేకపోవటం అక్కడ కేవలం నాలుగు గదులే ఉండటంతో వంటగదికి వినియోగిస్తున్న రేకులషెడ్డులో సైతం తరగతి గదిగా మార్చివేయటం ఫలిత ంగా విద్యార్థులు సతమతం అవుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు విద్యనభ్యశించేందకు అహ్లాదకరమైన వాతావరణం లేకపోగా త్రాగునీటి వసతి అంతం మాత్రంగానే ఉందని మరుగుదొడ్డి అస్తవ్యస్థంగా తయారైందని వంట గదైన రేకులషెడ్డును కూడా తరగతి గదిగా మార్చటంతో ఒకవైపు పొగ మరోవైపు వేడికి నరకయాతన అనుభవి స్తున్నామని విద్యార్థులు వాపోవటం బాధాకరం అని శుక్రవారం పాఠశాలను సందర్శించిన ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్ వాఖ్యానించటం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యా లను కల్పించి కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో గత వైసీపీ ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద పాఠశాల అభివృద్ధికి కేటా యించిన రూ.60 లక్షలు ఎంఈఓ జయానాయక్ నిర్లక్ష్యం కారణంగా వెనక్కు వె

04ATP21_04ATP21.qxd 21-02-2025 PM 10:47 Page 1

రైతు బండి-అగ్రి షో కార్యక్రమానికి తరలిరండి

- జిల్లా రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు - రాప్తాడు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత
- శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు కార్యక్రమం - తరలి రానున్న 300 కంపెనీలు, శాస్త్ర వేత్తలు
- రైతులకు ఇది చక్కటి అవకాశమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యాలు

కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలో నేటి నుంచి రెండు రోజులపాటు జరగనున్న రైతుబడి అగ్రిషో కార్యక్రమానికి తరలి రావాలని జిల్లా రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లాలో అత్యాధునిక వ్యవసాయ సమాచారంతో రైతుబడి ఆధ్వర్యంలో అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన రైతుబడి అగ్రి షో ఏర్పాటు చేశారు. శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు రాప్తాడు వద్ద ఈ కార్యక్రమం జరుగుతుంది. సుమారు 300 కంపెనీలు, 1000కిపైగా నూతన వ్యవసాయ అంశాలు వివరించేందుకు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నాయి.

ఉమ్మడి అనంతపురం తోపాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి వేల సంఖ్యలో రైతులు హాజరయ్యే విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం రోజు ఎమ్మెల్యే పరిటాల సునీత పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులకు, అధికారులకు, కంపె నీల ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచిం చారు. వీలైనంత ఎక్కువ మంది రైతులు ఈ కార్యక్రమానికి వచ్చేలా చూసుకోవాలన్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పరికరాలు, డ్రోన్ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, మొక్కలు, నానో టెక్నాలజీ, శాటిలైట్ సాయిల్ టెస్టింగ్, ఆటోస్టార్టర్, ఫెన్సింగ్, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలు పాల్గొంటున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన డైరీ, పౌల్ట్రీ, ఫిషరీ, పట్టు పురుగుల, మేకల-గొర్రెల పెంపకం వంటి ఇతర అంశా ల గురించి కూడా సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయాన్ని మరింత విస్తృతం చేసుకోవ డంతోపాటు కష్టాన్ని తగ్గించు కొని, లాభాన్ని పెంచుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయో గపడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

తాగునీరు కలుషితం..వ్యాధుల భారిన జనం

శుద్ధి జలం అందని గ్రామ ప్రజలు - మడేనహళ్లి ప్రజలకు కలుషిత తాగునీరు సరఫరా - పగిలిన తాగునీటి సరఫరా పైపులు - పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు - కలుషిత నీరు ప్రజల ఆరోగ్యానికి శాపం



పగిలిన తాగునీటి సరఫరా పైపులు

తాగునీటి పైపుల్లో సరఫరా అవుతున్న కలుషిత నీరు

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

సాంకేతిక రంగంలో దేశం దినదినాభివృద్ధి చెందుతున్నప్పటికీ పట్టుగొమ్ములాంటి గ్రామాల్లో నేటికీ మార్పులు చోటు చేసుకోక పోగా ప్రజల జీవన పరిస్థిల్లోనూ మార్పులు చోటు చేసుకోలేదు. జిల్లా కేంద్రంకు సదూర ప్రాంతమైన డి.హిరేహాళ్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలు శుద్ధజాలాలను కొని తాగుతూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకొంటూ జీవనం సాగిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కొనుగోలు చేసేందుకు శుద్ధ జలాలు అందుబాటులో లేక ప్రభుత్వం సరఫరా చేసే తాగునీటిని ఉపయోగించక తప్పడం లేదని బాధిత గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని మడేనహళ్లి గ్రామ ప్రజలకు తాగునీటిని ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటి పైపులు పగిలి కలుషిత నీటిని తాగడం వల్ల తమ చిన్నారులు జ్వరం, డయేరియా లాంటి వ్యాధులు బారిన పడుతు న్నారని చికిత్సల కోసం ఆసుపత్రులు చుట్టూ తిరగాల్సిన దౌర్భాగ్యం చోటుచేసుకుందని వ్యాధి బారిన పడ్డ చిన్నారుల తల్లిదండ్రులు బాధలను వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి వ్యాధుల బారిన పడ్డ రోగులు సంఖ్య కంటే ఒక్క మడేనహళ్లి గ్రామప్రజలు అధిక సంఖ్యలో వివిధ వ్యాధులతో చికిత్సల కోసం ఆసుపత్రులకు వెళ్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. తాగునీటి సరఫరా పైపులు పగిలి కలుషిత నీరు సరఫరా అవుతున్న గ్రామంలో సచివాలయం ఉన్నప్పటికీ సంబంధిత గ్రామ సచివాలయ కార్యదర్శులు, ఇంజనీర్ మరమ్మత్తుల విషయమై పట్టించు కోకపోవడం శోచనీయమని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా ఉద్యోగులు సైతం ఆ గ్రామంలో పగిలిన తాగునీటి సరఫరా పైపులకు మరమ్మతులు చేయించలేదన్న విమర్శలు గుప్పిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సరఫరా పైపులకు తక్షణం మరమ్మ తులు చేయించి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పాలనాధికారి బలరామరావును విచారించగా తాగునీటి సరఫరా పైపులు ఫగిలిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ గ్రామసచి వాలయ కార్యదర్శులు హరి కృష్ణకు సమాచారం అందిం చడం జరిగిందని, రెండు రోజుల్లో పైపులైన్లు ఎక్కడెక్కడ ఫగిలాయో వాటన్నింటికి మర మ్మతులు తక్షణం కల్పించాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

రైతులకు కష్టం వస్తే ఆదుకునే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం

- జగన్‌రెడ్డిలా షోలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాదు - టమోటా కొనుగోళ్లపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం - ప్రభుత్వమే రైతుల నుంచి టమోటా కొనుగోలు చేయడం హర్షనీయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రైతులకు కష్టం ఉందంటే అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో టమోటా పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న తరుణంలో ప్రభుత్వమే పంట కొనుగోలు చేసేంఉదకు ముందు కొచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో వేలాది మంది రైతులు టమోటా పంట సాగు చేస్తుంటారని ధరలు బాగా ఉన్నప్పుడు ఎంత లాభం వస్తుందో ధరలు లేకపోతే రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతింటారన్నారు. ఈ పరిస్థితులను తాను దశాబ్ద కాలంగా చూస్తున్నానని అన్నారు. గతంలో ప్రభుత్వం మార్కెట్‌లో ధరలు నియంత్రణ కోసం ప్రయత్నం చేసిన సందర్భాలు చూశామని, కానీ తొలి సారి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రైతు విషయంలో జగన్‌రెడ్డి డ్రామాలు చేసినట్లు మా ముఖ్యమంత్రి చంద్ర బాబుకు రాదని ఆయన ఆలోచన అంతా రైతులకు ఏవిధంగా మేలు చేయాల న్న విధంగానే ఉంటు ందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

సోలార్ సిస్టమ్స్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాలవ

సోలార్ సిస్టమ్స్ ఫోరూమ్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

అభినందనల జ్ఞాపికలను అందిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుమ సోలార్ సిస్టమ్స్ షోరూమ్‌ను శుక్రవారం ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రారంభించారు. మారు తున్న పరిస్థితుల్లో, గృహ, వ్యవసాయ, వాహన, వాణిజ్య ఇతరత్ర రంగాల్లో సోలార్ విద్యుత్ కీలకమౌతోందని, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్థానికంగానే సోలార్ పరిక రాలను స్థానిక డీలర్లు టి.వెంకటేశులు, శ్రీనివాసులు, ధనుంజయ ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. ప్రారంభ కార్యక్ర మంలో ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు హనుమం తరెడ్డి, పి.పురుషోత్తం, జి.వెంకటేశులు, జి. లోకేష్, సిమెంట్ శీన తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ప్రచారకర్తలకు అభినందనలు.. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలన అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పకథలపై విస్తృత ప్రచారం కల్పించిన పార్టీ సోషియల్ మీడియా విభాగం ప్రతినిధులను రాష్ట్ర పార్టీ ఘనంగా సత్కరిస్తూ పార్టీ గుర్తులతో కూడిన పసుపుజెండా జ్ఞాపికలను పంపింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురికి ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన స్వగృహంలో శుక్రవారం వాటిని అంద జేశారు. పార్టీ తమ సేవలను గుర్తించి జ్ఞాపికను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకోవడం చాలా గౌరవంగా ఉందని గ్రహీతలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ద్వారా టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

టమోటా రైతులకు భరోసా ఇచ్చిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవా ర్త

టమోటా పంట రైతులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రస్తుతం టమోటా కు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని అలాంటి రైతాంగాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ,మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతుల నుంచి కిలో 8 రూపాయలతో సేకరించి రాష్ట్రంలోని రైతు బజార్లకు సరఫరా చేసే విధంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఈ విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని,రైతులు ఎవరూ అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. టమోటా రైతులను ఆదుకునేం దుకు ముందుకు వచ్చిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి రైతుల తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యుఐ కేసులు తగ్గించండి - ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ పెంచండి

- సైబర్ నేరాల అవగాహనకు ప్రాధాన్యత ఇవ్వండి..రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయండి - జిల్లా ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్‌పి జగదీష్ నిర్వహించారు. అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, చేధనల గురించి పోలీసుస్టేషన్ వారిగా సమీక్ష నిర్వహించి సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన బాధ్యతన్నారు. పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహబావంతో సహాయ కారిగా మెలిగినప్పుడే పోలీసుల పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఓవర్‌లోడ్, త్రిబుల్‌రైడింగ్, హెల్మెట్ లేకుండా, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించడం వారిని అప్రమత్తం చేయడం మన కర్తవ్యమన్నారు. సైబర్ సురక్ష కార్యక్రమంలో భాగంగా డిజిటల్ వాహనాలు, టామ్ టామ్ ఆటోల ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలకు చేరువచేయాలన్నారు. మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని, ఫ్యాక్షన్ ప్రభావిత సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పెండింగ్‌లో వున్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, రేప్ కేసులు, డెకాయిట్ రాబరీ, ప్రాపర్టీ వాహనాలు దొంగతనం మిస్సింగ్ చీటింగ్ కేసులు, తదితర కేసుల్లో దర్యాప్తు రికవరీల గురించి సర్కిల్ వారిగా పోలీసు అధికారులతో సమీక్ష చేశారు.

బిటిపి కుందుర్తి బ్రాంచ్ కెనాల్‌తోపాటు హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

బీటీపీ కాలువ కోసం ఇంకా సేకరించాల్సిన భూమి, ఆగిన పనులు తిరిగి ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలిప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సమా వేశ ంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు,

సమావేశంలో పాల్గొన్న ఇంజనీర్లు, రెవెన్యూ శాఖ అధికారులు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరిల 21 ప్రభాతవార్త

:కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, ఈఈలు, ఏఈలతో హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ పనులు, తదితర అంశాలపై ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివా సులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపా రు. హెచ్ఎన్ఎస్ఎస్ కింద జీడిపల్లి రిజర్వా యర్ నుంచి బిటిపి వరకు ఏర్పాటు చేసే కాలువ పనులు చేపట్టేందుకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కాలవ పనులు వేగవంతం చేయాలని, రెండేళ్లలోపు పనులు పూర్తి చేసేందుకు చర్య లు తీసుకోవాలని హెచ్ఎన్ ఎస్ఎస్ అధికారులను ఆదేశించారు. తప్పకుండా బీటీపీ పనులు, అవసర మైన భూ మి సేకరించేందుకు, రైతులకు అందాల్సిన పరిహారం ఇచ్చేందుకు, తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే ందుకు అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు. నేమకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కి సంబంధించి ఏజెన్సీ నుంచి డిపిఆర్ అందించాలన్నారు. టాప్ హెచ్.ఎల్.సి 11 స్ట్రక్చర్స్ జిఒ ఇష్యూ చేయాల న్నారు. హెచ్ఎన్ఎస్ ఎస్ 36బి, 36సి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిం చాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివా సులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడు తూ బీటీపీ కాలువ కోసం ఇంకా సేకరించాల్సిన భూమి, ఆగిన పనులు తిరిగి ప్రారంభిం చేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ఎన్ఎస్ఎస్ కింద జీడిపల్లి రిజర్వాయర్ నుంచి బిటిపి వరకు ఏర్పాటు చేసే కాలువ పనులు 30 శాతం పూర్తికాగా, మిగిలిన పనులను వేగవంతం చేయాలని, అందుకు అవసరమైన నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భూములు ఇచ్చిన రైతులకు అందాల్సిన పరిహారం కూడా వీలైనంత త్వరగా ఇచ్చేలా చూడాలని కోరారు. బీటీపీ మెయిన్ కెనాల్ తో పాటు చెరువులకు కూడా నీరరచేందుకు అవసరమైన భూసేకరణ చేపట్టాలని, అందుకు ప్రణాళిక రూపొందిం చాల న్నారు. హెచ్.ఎల్.సికి సంబంధించి ఆధునికీకరణ పనులను చేపట్టా లన్నారు. వేసవి కాలం వస్తున్నందున గ్రామాల్లో తాగునీటికి ఇబ్బ ందులు లేకుండా చర్యలు చేపట్టా లని కోరారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ ఎస్ఎస్ సిఈ ప్రాజెక్ట్స్ నాగరాజ, హెచ్ ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, గుంతకల్లు ఈఈ శ్రీనివాస నాయక్, డిఈలు విశ్వనాథ్, రమణ, వెంకట రమణ, ఏఈఈలు దాదా ఖలందర్, నాగభూషణం, భాస్కర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు పి4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు

- ఈనెల 28వ తేదీ లోపు పీపుల్ సర్వే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

హాజరైన సంబంధిత శాఖల అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రభాతవార్త

ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన పీపుల్ సర్వే-4 ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి కాదని, జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పి4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించ నున్న సర్వే పై జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు ఎంపిడిఓ లు, నియో జకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి.. తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో.. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 21 నుండి ఈనెల 28 వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చ. ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాల న్నారు. గ్రామ/వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సన్నద్ధత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి ఒకటో తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకుఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సుమారు 23987 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు, మొదటి సంవత్సరం 13083 మంది, ద్వితీయ సంవత్సరం 10904 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కానున్నారు.42 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిం చుచున్నామని, హిందూపురం, మడకశిర, కదిరి ధర్మవరం పుట్టపర్తి,ప్రధానతాహిసిల్దారులు పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు రేపటి రోజు నుండి ఆ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎవ్వరికి సెల్ఫోన్ అనుమతించరాదు. పలు అంశాలపై సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, సువర్ణ, శర్మ, మహేష్, ఆనంద్, ఉమ్మడి జిల్లాల డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, డి ఆర్ డి ఏ పిడి నరసయ్య, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, సిపిఓ విజయ్ కుమార్, డిపిఓ సమత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోలు రీసర్వేపై ప్రత్యేక సమావేశం నిర్వహించుకోవాలి – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

జిల్లాలోని అందరు ఆర్డీవోలు మీ డివిజన్ పరిధిలోని రీసర్వేపై ప్రత్యేక సమావేశం నిర్వహించుకోవాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సంబంధిత ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమక్షంలోనే రీసర్వే చేపట్టాలి సంబంధిత రైతుతోపాటు, చుట్టుప్రక్కల రైతులను కూడా పిలవాలని సూచించారు. సర్వే ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు రీ సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని ఏడి సర్వే ఆదేశించారు రీసర్వే సమస్యలను పరిష్కరించి అన్ని సమస్యలను పరిష్కరించాలి. రీసర్వే సమాచారాన్ని రైతులకు తెలియజేయాలి మరియు రీసర్వేను సరిగ్గా చేయాలి. రీసర్వే గ్రామాల పూర్తయిన తర్వా తఅందరు ఆర్డివోలు ఖిదీవీలు రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలన్నారు. అందరు ఆర్డీవోలు, కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

నవోదయం 2.0 పోస్టర్లు విడుదల

- ఎక్సైజ్ అధికారులతో కలిసి పోస్టర్లను విడుదల చేసిన ఎంపి, ఎమ్మెల్యే

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాటుసారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నవోదయం 2.0 పోస్టర్లను ఎక్సైజ్ అధికారులతో కలిసి శుక్రవారం అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి నాటుసా దుష్పలితాలను ప్రజలకు వివరించాలన్నారు. సారా తయారీదారులకు కూడా కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి నవోదయం 2.0 ఉద్దేశ్యాన్ని వివరించాలని ఆదేశించారు. నాటుసారా లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు లక్ష్యాన్ని సాధించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎక్సైజ్ సిఐ శివసాగర్, గుత్తి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, ఎస్ఐలు సుశీలమ్మ, గోపా